నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
6 డిసెంబర్ 2023
పేజీలు 8




# ఎయిర్‌ఫోర్స్ క్యాట్- 01/2024

త్రివిధ దళాలు..
అందులో
ఏ దళానికి ఆ దళమే ప్రత్యేకం. వీటిలో ఎయిర్‌ఫోర్స్ అంటే చాలామందికి మరీ క్రేజీ. కమిషన్డ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ఏటా నిర్వహించే ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్ (ఏఎఫ్ క్యాట్)-01/2024 నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా .....



## ఏఎఫ్ క్యాట్

- ఎయిర్‌ఫోర్స్‌లో ఫ్లయింగ్, గ్రౌండ్ (టెక్నికల్, నాన్ టెక్నికల్) బ్రాంచీల్లో, ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ కమిషన్డ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించే పరీక్షే కామన్ అడ్మిషన్ టెస్ట్ (ఏఎఫ్ క్యాట్)

**పే అలవెన్సులు:** ఫ్లయింగ్ ఆఫీసర్- లెవల్ 10 కింద నెలకు రూ.56,100-1,77,500/- ఇతర అలవెన్సులు ఇస్తారు. ఎంఎస్‌పీ రూ.15,500/-

**బ్రాంచీ:** ఫ్లయింగ్

**ఖాళీలు:** సీడీఎస్‌ఈ ఖాళీల్లో 10 శాతం పీసీ కింద, ఏఎఫ్ క్యాట్‌లో 10 శాతం ఖాళీలను ఎస్‌ఎస్‌సీ కింద భర్తీ చేస్తారు.

**మొత్తం ఖాళీలు:** 279

**విభాగాల వారీగా ఖాళీలు:** ఫ్లయింగ్- పురుషులు- 28, మహిళలు- 10

- గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్)- పురుషులు- 149, మహిళలు-16
- గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్)- పురుషులు- 98, మహిళలు- 16

## ఎవరు అర్హులు?

**ఫ్లయింగ్ బ్రాంచీ:** ఇంటర్ (మ్యాథ్స్, ఫిజిక్స్)లో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. దీంతో పాటు కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత లేదా కనీసం 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత.

- గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్)- కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మ్యాథ్స్, ఫిజిక్స్) ఉత్తీర్ణత. సంబంధిత బ్రాంచీలో బీఈ/బీటెక్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
- గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్)- కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మ్యాథ్స్, ఫిజిక్స్) ఉత్తీర్ణత. దీంతోపాటు కనీసం 60 శాతం మార్కులతో మూడేండ్లు లేదా నాలుగేండ్ల డిగ్రీ ఉత్తీర్ణత. అకౌంట్స్ బ్రాంచీకి కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్, బీకాం లేదా సీఏ/సీఎంఏ లేదా సీఎఫ్ఏ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత. అదేవిధంగా ఎడ్యుకేషన్, మెటీయోరాలజీ, లా తదితర విభాగాలకు వేర్వేరు అర్హతలు ఉన్నాయి.

**వయస్సు:** ఫ్లయింగ్ బ్రాంచీ ఏఎఫ్‌క్యాట్, ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీకి 20-24 ఏండ్ల మధ్య ఉండాలి. అంటే 2001 జనవరి 2 నుంచి 2005, జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి. కమర్షియల్ పైలట్ లైసెన్స్ ఉన్న వారికి 26 ఏండ్ల వరకు సడలింపు ఉంటుంది.

- **గ్రౌండ్ డ్యూటీ పోస్టులకు:** 2025, జనవరి 1 నాటికి 20-26 ఏండ్ల మధ్య ఉండాలి. అంటే 1999, జనవరి 2 నుంచి 2005, జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.

**నోట్:** అభ్యర్థులు అవివాహ పురుష/మహిళలై ఉండాలి.

## పరీక్ష విధానం

- జనరల్ అవేర్‌నెస్, వెర్బల్ ఎబిలిటీ ఇన్ ఇంగ్లిష్, న్యూమరికల్ ఎబిలిటీ, రీజనింగ్ అండ్ మిలిటరీ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఉంటుంది.
- పరీక్ష సమయం రెండు గంటలు. ఆన్‌లైన్‌లో, ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు.
- పరీక్షలో మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. 300 మార్కులకు ఉంటుంది

**నోట్:** స్టేజ్-1, 2 పరీక్షలు, ఇంటర్వ్యూ, కంప్యూటరైజ్డ్ పైలట్ సెలక్షన్ సిస్టమ్ పరీక్ష, మెడికల్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా తుది ఎంపిక చేస్తారు.

**శిక్షణ**

- జనవరి 2025లో ఉంటుంది. ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్) బ్రాంచీలకు 62 వారాలు, గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్) బ్రాంచీ వారికి 52 వారాలు శిక్షణ ఉంటుంది.

### ముఖ్యతేదీలు

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** డిసెంబర్ 30
**వెబ్‌సైట్:** https://afcat.cdac.in/AFCAT/

**కేశవపంతుల వేంకటేశ్వర శర్మ**